రిజర్వాయర్ పనులను త్వరగా పూర్తి చేయాలి

రాష్ట్ర వ్యవసాయ శాఖ సలహాదారు పోచారం శ్రీనివాసరెడ్డి

మాట్లాడుతున్న రాష్ట్ర వ్యవసాయ శాఖ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి

బాన్సువాడ టౌన్, నవంబర్ 14 : సిద్దాపూర్ వద్ద నిర్మిస్తున్న రిజర్వాయర్ పనులను త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని తన కార్యాలయంలో బాన్సువాడ మండలం సిద్దాపూర్ వద్ద నిర్మిస్తున్న రిజర్వాయర్ నిర్మాణ పనులపై గురువారం సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిద్దాపూర్ రిజర్వాయర్ తన జీవిత ఆశయమని అన్నారు. ఈ ప్రాంతంలోని 14,000 ఎకరాల మెట్ట భూములకు పుష్కలంగా నీళ్లు అందాలని, ఆర్థికంగా రైతులు స్థిర పడాలన్నారు. సుమారు రూ.200 కోట్ల వ్యయంతో ఒక టీఎంసీ కెపాసిటీతో ఈ రిజర్వాయర్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. రిజర్వాయర్ నిర్మాణంతో భవిష్యత్తు తరాలకు సాగు, తాగునీటి ఇబ్బంది లేకుండా ఉంటుందని పోచారం తెలిపారు.

గ్రూప్-3 పరీక్షలను సమన్వయంతో సజావుగా నిర్వహించాలి

అధికారులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి

కామారెడ్డి, నవంబర్ 14 : గ్రూప్-3 పరీక్షలను సమన్వయంతో, సజావుగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్, అబ్జర్వర్స్, ఐడెంటిఫికేషన్ ఆఫీసర్స్, ఫ్లయింగ్ స్క్వాడ్, రూట్ ఆఫీసర్స్‌కు గురువారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎలాంటి సమస్యలకు తావివ్వకుండా సమన్వయంతో ఈ నెల 17, 18 తేదీల్లో గ్రూప్-3 పరీక్షలను సజావుగా నిర్వహించాలని తెలిపారు. అభ్యర్థుల బయో మెట్రిక్ అటెండెన్స్ తీసుకోవాలని, అభ్యరులను పరీక్ష హాలులోకి తనిఖీ చేసి పంపించాలని సూచించారు. పరీక్ష హాలులోకి ఎలక్ట్రానిక్ వస్తువులను తీసుకురానివ్వొద్దని చెప్పారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్, రీజినల్ కో-ఆర్డినేటర్ విజయ్ కుమార్, ట్రైసర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ వెళ్లి సర్వేను పూర్తి చేయాలి

బాన్సువాడ రూరల్/బాన్సువాడ టౌన్/బిచ్కుంద/పెద్ద కొడప్‌గల్/గాంధారి, నవంబర్ 14 : సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా చేపట్టాలని బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి ఎన్యుమరేటర్లకు సూచించారు. మండలంలోని కొయ్యగుట్ట తండా గ్రామంలో చేపడుతున్న సమగ్ర సర్వేను ఆమె గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సర్వే పత్రాలను ఆమె పరిశీలించారు. గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి వందశాతం సర్వే పూర్తి చేయాలని అన్నారు. బాన్సువాడలోని డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో చేపట్టిన సర్వేను రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి పరిశీలించారు. ఎలాంటి తప్పులకు తావివ్వకుండా సర్వేను చేపట్టాలన్నారు.జుక్కల్ మండలం గుండూరు గ్రామంలో ఎంపీడీవో శ్రీనివాస్ సర్వేను పరిశీలించారు. పెద్ద కొడప్‌గల్ మండలం బేగంపూర్, బేగంపూర్ తండా, ఆయా గ్రామాల్లో చేపట్టిన సర్వేను తహసీల్దార్ దశరత్ పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్ఐ అంజయ్య, పంచాయతీ కార్యదర్శి ఇందల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. గాంధారితోపాటు గ్రామాల్లో చేపట్టిన సర్వేను ఎంపీడీవో రాజేశ్వర్, ఎంపీవో లక్ష్మీనారాయణ పరిశీలించారు.

కొయ్యగుట్ట తండాలో సర్వే సరళిని తెలుసుకుంటున్న సబ్ కలెక్టర్ కిరణ్మయి

కామారెడ్డిలో ఉద్యోగుల నిరసన

నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేస్తున్న ఉద్యోగులు,నాయకులు

కామారెడ్డి, నవంబర్ 14 : వికారాబాద్ కలెక్టర్‌పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఎదుట ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి గురువారం నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగులపై దాడికి పాల్పడడం విచారకరమని అన్నారు. దాడికి పాల్పడిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేసి, కఠినంగా శిక్షించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు శ్రీనివాస్‌రెడ్డి, విక్టర్, టీఎన్జీవోస్ కార్యదర్శి సాయిలు, పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు గోవర్ధన్, టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతల లింగం తదితరులు పాల్గొన్నారు.

108, 102 అంబులెన్స్‌లో ఉద్యోగ అవకాశాలు

కామారెడ్డి, నవంబర్ 14 : ఈ నెల 16వ తేదీన 108, 102 అంబులెన్స్‌లో పైలట్ ఉద్యోగాల భర్తీ కోసం ఆసక్తి ఉన్న అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కామారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ తిరుపతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పదోతరగతి పాస్తై, 35 ఏండ్లు ఉండాలని తెలిపారు. డ్రైవర్ లైసెన్స్ కలిగి ఉండి మూడు ఏండ్ల అనుభవం ఉండాలని తెలిపారు. శనివారం ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు 9100799153, 8074652252 ఫోన్ నంబర్లను సంప్రదించాలని సూచించారు.

పేకాట రాయుళ్ల అరెస్ట్

రాజంపేట్, నవంబర్ 14 : రాజంపేట మండలం కొండాపూర్ గ్రామ శివారులో పేకాడుతున్నారన్న సమాచారంతో పోలీస్ సిబ్బంది పేకాట స్థావరాలపై దాడి చేశారు. పేకాడుతున్న వారిని పట్టుకుని వారి నుంచి డబ్బులు, ఫోన్లు, పేక ముక్కలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై పుష్పరాజ్ తెలిపారు. పోలీసు సిబ్బంది రమేశ్, బాలు, భాస్కర్, రవీందర్‌ను ఎస్సై అభినందించారు.

ముగిసిన జోనల్‌స్థాయి క్రీడా పోటీలు

బాన్సువాడ రూరల్, నవంబర్ 14 : మండలంలోని బోర్లం క్యాంపు సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ఈ నెల 11 నుంచి 14 వరకు జరిగిన జోనల్ స్థాయి క్రీడా పోటీలు గురువారం ముగిశాయి. ఒవరల్ చాంపియన్లు అండర్ -14, 19 విభాగాలో బోర్లం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల/కళాశాల, అండర్-17 విభాగంలో బెజ్జంకి గురుకుల పాఠశాల/కళాశాలలు నిలిచాయి. విజేతలకు సబ్ కలెక్టర్ కిరణ్మయి, బాన్సువాడ సీఐ అశోక్ బహుమతులను ప్రదానం చేశారు.

కార్యక్రమంలో జోనల్ అధికారిణి ప్రత్యూష, డీసీవో నాగేశ్వర్‌రావు, జోనల్ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ పద్మకుమారి, కళాశాల ప్రిన్సిపాల్ రమాదేవి, వివిధ పాఠశాలల ప్రిన్సిపాళ్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

మాచారెడ్డి, నవంబర్ 14 : సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కామారెడ్డి డీఎస్పీ నాగేశ్వర్‌రావు అన్నారు. ఎల్లంపేట గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలు నడుపడం చట్టరీత్యా నేరమన్నారు. అటవీభూములను అక్రమించవద్దని, అడవుల సంరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో కామారెడ్డి ఎఫ్‌డీవో రామకృష్ణ, కామారెడ్డి రూరల్ సీఐ రమన్, ఎస్సై అనిల్, మాచారెడ్డి ఎఫ్ఆర్వో దివ్య, పోలీసు, అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఎస్పీ నాగేశ్వర్‌రావు

డ్రైనేజీలపై స్లాబ్ నిర్మిస్తే చర్యలు

బాన్సువాడ టౌన్, నవంబర్ 14 : డ్రైనేజీలపై స్లాబ్‌లు, షెడ్డులు నిర్మిస్తే చర్యలు తప్పవని మున్సిపల్ అధికారులు హెచ్చరించారు. బాన్సువాడలోని ప్రధాన రహదారి వెంట ఉన్న మురికి కాల్వలపైన స్లాబ్ వేయడంతో కాల్వలను శుభ్రం చేయరాకుండా ఇబ్బంది కలిగిస్తున దుకాణదారులకు గురువారం మున్సిపల్ అధికారులు నోటీసులను అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు తులా శ్రీనివాస్, శ్రీనివాస్, ఫీల్డ్ అధికారులు సతీశ్, హన్మాండ్లు తదితరులు పాల్గొన్నారు.

మురికి కాల్వల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు వేస్తే చర్యలు

బాన్సువాడ టౌన్, నవంబర్ 14 : డ్రైనేజీల్లో ప్లాస్టిక్ వ్యర్థాలను వేస్తే చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు హెచ్చరించారు.

ప్రధాన డ్రైనేజీని పరిశీలిస్తున్న కాసుల బాల్‌రాజ్

బాన్సువాడలోని పలు వార్డుల్లో ఉన్న మురికి కాల్వలను ఆయన మున్సిపల్ చైర్మన్ గంగాధర్‌తో కలిసి గురువారం పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీహరిరాజు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి

కామారెడ్డి, నవంబర్ 14 : జిల్లా గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి గురువారం ప్రారంభించారు. సరస్వతి విగ్రహానికి, గ్రంథాలయ శాస్త్ర పితామహ ఎస్ఆర్ రంగనాథన్, దేశ మొదటి ప్రధాని నెహ్రూ చిత్ర పటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రంథాలయాలను ఉపయోగించుకొని పోటీ పరీక్షల్లో విజయం సాధించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఇందూ ప్రియ, వైస్ చైర్మన్ ఉరుదొండ వనిత, జిల్లా గ్రంథాలయ కార్యదర్శి వంశీ కృష్ణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో వేలం వాహనాల వివరాలు

కామరెడ్డి, నవంబర్ 14 : జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఉన్న వాహనాల వివరాలను వివిధ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు ఎస్పీ సింధూశర్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ రకాల 79 వాహనాలను జిల్లా పోలీసు కార్యాలయం ఆవరణలో ఉన్నాయన్నారు. వాహనాల యజమానులు సరైన ధ్రువపత్రాలు తీసుకువచ్చి పోలీసు ట్రాన్స్‌పోర్ట్ అధికారిని కలిసి చూపించాలని సూచించారు. వాహనాల గురించి ఏమైనా సందేహాలు ఉంటే అసిస్టెంట్ మోటర్ ట్రాన్స్‌పోర్ట్ అధికారి బాలరాజ్ 87126 86114 నంబర్‌కు ఫోన్ చేయాలని తెలిపారు.

ఇసుకు ట్రాక్టర్ బోల్తా : డ్రైవర్‌కు గాయాలు

నస్రుల్లాబాద్, నవంబర్ 14 : బీర్కూర్ మండలం కిష్టాపూర్ గ్రామ శివారులో గురువారం ఇసుక ట్రాక్టర్ బోల్తా పడింది. ట్రాక్టర్ డ్రైవర్‌కు కాలు, చేతు విరగడంతో చికిత్స నిమిత్తం 108 వాహనంలో బాన్సువాడ ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

ట్రాక్టర్ ఢీకొని ఒకరి మృతి

భిక్కనూరు, నవంబర్ 14 : ట్రాక్టర్ ఢీకొని ఒకరు మృతి చెందిన ఘటన భిక్కనూరులో గురువారం చోటు చేసుకున్నది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. భిక్కనూరులోని గాంధీచౌక్ వద్ద గ్రామానికి చెందిన నీల ఇస్తారి(70) సైకిల్‌పై వెళ్తుండగా ట్రాక్టర్ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.

విద్యార్థులు ఇష్టంగా చదవాలి

బిచ్కుంద, నవంబర్14 : విద్యార్థులు ఇష్టంగా చదవాలని కేంరాజ్ కల్లాలి మాజీ సర్పంచ్ రమేశ్ దేశాయ్ సూచించారు. గురువారం బాలల దినోత్సవం సందర్భంగా జుక్కల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ శివానంద్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సాయాగౌడ్, దిలీప్ పటేల్, సతీశ్, మారుతి, సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన

అడ్లూర్ ఎల్లారెడ్డిలో ధాన్యాన్ని పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్

రామారెడ్డి, నవంబర్14, సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డిలో గురువారం ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన విద్యార్థులతో రూరల్ అగ్రికల్చర్ వర్క్ ఎక్స్‌పీరియన్స్ పోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులు రైతులకు ఉపయోగపడే ఆధునిక వ్యవసాయ పద్ధతుల గురించి వివరించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. కార్యక్రమంలో డాట్ సెంటర్ శాస్త్రవేత్తలు అనిల్‌రెడ్డి, రేవంత్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ మర్రి సదాశివరెడ్డి పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన తహసీల్దార్

పెద్దకొడప్‌గల్, నవంబర్14 : మండలంలోని కాస్లాబాద్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దార్ దశరథ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, కొనుగోలుకు సంబంధించిన రికార్డులను తప్పులు లేకుండా నమోదు చేయాలని అధికారులకు సూచించారు.

పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈవో

లింగంపేట, నవంబర్ 14: మండలంలోని ఐలాపూర్ ప్రభుత్వ పాఠశాలను ఎంఈవో షౌకత్ అలీ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వహణ రికార్డులు, విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలించారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం దామోదర్ ఉపాధ్యాయులు పద్మ, శివానంద, లావణ్య ఉన్నారు.

జల్దిపల్లి గ్రామంలో పశువైద్య శిబిరం

లింగంపేట, నవంబర్14: మండలంలోని జల్దిపల్లి గ్రామంలో గురువారం జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశువైద్య శిబిరం నిర్వహించినట్లు వైద్యురాలు హనా జోనస్ తెలిపారు. కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ రవికుమార్, గోపాల మిత్రలు ఎజాజ్, రమేశ్, మల్లేశ్, వెంకట్, శివలాల్, పరంధాములు, పాడి రైతులు పాల్గొన్నారు.

కాలువ నిర్మాణ పనుల పరిశీలన

లింగంపేట, నవంబర్ 14: మండల కేంద్రంలోని సాగు నీటి కాలువ నిర్మాణ పనులను నీటి పారుదల శాఖ డీఈఈ వెంకటేశ్వర్లు పరిశీలించారు. సాగునీటి కాలువ మురికి కాలువగా మారుతుండడంతో నీటి సరఫరా కు వీలు లేకుండా పోయింది. కాలువ మరమ్మతులకు నిధులు మంజూ రు చేయించాలని ఎమ్మెల్యే మదన్‌మోహన్ దృష్టికి తీసుకెళ్లగా ప్రతిపా దనలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు అధికారులు కాలువ మరమ్మతుతో పాటు కల్వర్టు నిర్మాణం కోసం నీటి పారుదల శాఖ అధికారులు ప్రభుత్వానికి ప్రతిపా దనలు పంపగా నిధులు మంజూరైనట్లు డీఈఈ తెలిపారు.

ఎల్లారెడ్డి బాలికల పాఠశాలలో మాట్లాడుతున్న ఎంఈవో

పిట్లం అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులు..

భిక్కనూరులో..

ఘనంగా బాలల దినోత్సవం

నమస్తే తెలంగాణ యంత్రాంగం, నవంబర్ 14 : జిల్లా వ్యాప్తంగా బాలల దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. బాలల దినోత్సవంలో భాగంగా ప్రభుత్వ ఉన్నత, ప్రాథమికోన్నత, ప్రాథమిక, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలు, వ్యాసరచన, పాటల పోటీలు నిర్వహించి బహుమతులను ప్రదానం చేశారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. పెద్దకొడప్‌గల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన బాలల దినోత్సవ కార్యక్రమంలో జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు దంపతులు పాల్గొన్నారు.

పెద్దకొడప్‌గల్ పాఠశాలలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు

కామారెడ్డిలో వివిధ వేషధారణలో ఆర్కిడ్స్ పాఠశాల విద్యార్థులు

కోమలంచ జిల్లా పరిషత్ పాఠశాలలో..

జోనల్ స్థాయిలో గురుకుల విద్యార్థుల ప్రతిభ

రామారెడ్డి, నవంబర్14 : మండలంలోని ఉప్పల్‌వాయి తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యార్థులు జోనల్ స్థాయి-2 క్రీడలను నిర్మల్ జిల్లా ముథోల్ లో ఈ నెల 11 నుంచి 14 వరకు నిర్వహించారు పుట్‌బాల్, ఖోఖో, బ్యాడ్మింటన్, పరుగుపందెం, డిస్కస్ త్రో, షాట్‌పుట్, హైజంప్, లాంగ్‌జంప్‌తోపాటు పలు క్రీడల్లో పాఠశాల, కళాశాల విద్యార్థులు పతకాలు సాధించారు. పలువురు రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ శివరాం తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు విద్యార్థులు

గాంధారి, నవంబర్ 14: రాష్ట్రస్థాయి అండర్ -14 వాలీబాల్ పోటీలకు మండలంలోని పేట్‌సంగెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల పీడీ లక్ష్మణ్ రాథోడ్ తెలిపారు. ఇటీవల నిర్వహించిన ఉమ్మడి జిల్లా ఎస్‌జీఎఫ్ అండర్ -14 వాలీబాల్ పోటీల్లో పాఠశాలకు చెందిన బాలుర విభాగంలో బస్సీ అర్జున్, బక్య అర్జున్, బాలికల విభాగంలో మధుప్రియ, దీపిక ఉత్తమ ప్రతిభ కనబర్చినట్లు తెలిపారు. వీరిని నిర్వాహకులు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే ఉమ్మడి జిల్లా జట్లకు ఎంపిక చేసినట్లు చెప్పారు. ఈనెల 16 నుంచి 18 వరకు చేగుంటలో నిర్వహించే రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో వీరు పాల్గొంటారన్నారు.

కథల పోటీల్లో గిద్ద విద్యార్థినికి ప్రథమ బహుమతి

రామారెడ్డి, నవంబర్14: మండలంలోని గిద్ద ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న గీతికకు రాష్ట్రస్థాయి కథల పోటీల్లో ప్రథమ బహుమతి లభించింది. బాలల దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని కళాభారతిలో గురువారం తెలుగు సాహిత్య అకాడమీ వారు నిర్వహించిన రాష్ట్ర స్థాయి కథల పోటీల్లో విద్యార్థిని రాసిన 'తెలుపు-నలుపు' అనే కథ ప్రథమ బహుమతి గెలుచుకున్నది. ప్రముఖ కవి అందెశ్రీ చేతుల మీదుగా గీతిక బహుమతి అందుకున్నది. ఈ విషయాన్ని పాఠశాల హెచ్ఎం కన్నయ్య గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.

బీసీ వసతి గృహ విద్యార్థులకు దుస్తుల పంపిణీ

నిజాంసాగర్, నవంబర్ 14 : మండల కేంద్రంలోని బీసీ వసతి గృహంలో ఎంఈవో తిరుపతిరెడ్డి, తహసీల్దార్ భిక్షపతి, ఎంపీడీవో గంగాధర్ కలిసి 98 మంది విద్యార్థులకు ఏకరూప దుస్తులు గురువారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం రామనారాయణగౌడ్, ఇన్‌చార్జి వార్డెన్ కృష్ణ తదితరులు ఉన్నారు.

రేపల్లెవాడ బీటీ రోడ్డు నిర్మాణానికి సర్వే

ఎల్లారెడ్డి రూరల్, నవంబర్ 14: మండలంలోని రేపల్లెవాడ గ్రామంలో బీటీ రోడ్డు నిర్మాణం కోసం సంబంధిత అధికారులు గురువారం సర్వే చేశారు. ఈ సందర్భంగా గ్రామ తాజామాజీ సర్పంచ్ దుద్దుల సాయిరాం మాట్లాడుతూ.. తమ గ్రామ ప్రజల చిరకాల కోరిక అయిన బీటీ రోడ్డును ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు ఆదేశాల మేరకు అధికారులు సర్వే చేయడం చాలా ఆనందం కలిగించిందన్నారు. సర్వేలో అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ పాలకవర్గం నియామకం

మద్నూర్, నవంబర్14: మద్నూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గాన్ని ప్రభుత్వం నియమించింది. కమిటీ పరిధిలో మద్నూర్‌తో పాటు జుక్కల్, డోంగ్లి మండలాలు ఉన్నాయి. చైర్‌పర్సన్‌గా జుక్కల్ మండలం పెద్దఏడ్గి గ్రామానికి చెందిన సౌజన్య, వైస్‌చైర్మన్‌గా డోంగ్లి మండలం మొఘ గ్రామానికి చెందిన పరమేశ్‌ను నియమించింది.

బీర్కూర్ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా శ్యామల..

నస్రుల్లాబాద్, నవంబర్ 14 : బీర్కూర్ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా నస్రుల్లాబాద్ మండలం దుర్కి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ దుర్గం శ్యామలను ప్రభుత్వం నియమించింది. బీర్కూర్ గ్రామానికి చెందిన యామ రాములు వైస్ చైర్మన్‌గా నియమితులయ్యారు.

రైతుల శ్రేయస్సుకోసం నిరంతర కృషి

బిచ్కుంద, నవంబర్14: రైతులకోసం నిరంతరం కృషి చేస్తామని రైతు సేవా సహకార సంఘం చైర్మన్ నాల్చార్ బాలాజి అన్నారు. 71వ అఖిల భారత సహకార వారోత్సవాల సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని సహకార సంఘ ఆవరణలో డైరెక్టర్లతో కలిసి సహకార జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో డైరెక్టర్లు దర్పల్ సంజు, పోతుల అశోక్, సాయిని శంకర్, మత్మల్ శంకర్, అనిశెట్టి శివరాజ్, చంద్రకాంత్ పటేల్, సీఈవో శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు. జుక్కల్ మండల కేంద్రంలో సహకార సంఘ ఆవరణలో చైర్మ న్ శివానంద్ సహకార జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘ డైరెక్టర్లు, సీఈవో, రైతులు పాల్గొన్నారు.

పెద్ద కొడప్‌గల్, నవంబర్ 14 : పిట్లం మండల కేంద్రంలోని చిల్లెర్గి, పిట్లం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘ ఆధ్వర్యంలో అఖిల భారతీయ సహకార వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. సహకార సంఘంలో చైర్మన్ శపథం రెడ్డి పతాకావిష్కరణ చేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, క్లస్టర్ అధికారి మురళీధర్ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి, రాంరెడ్డి, డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

పెద్దకొడప్‌గల్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘ ఆధ్వర్యంలో సహకార సంఘంలో చైర్మన్ హన్మంత్‌రెడ్డి జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో కార్యదర్శి సందీప్, డైరెక్టర్లు, సిబ్బంది తదితరులున్నారు.

రాజంపేట్, నవంబర్ 14 : రాజంపేట, ఆర్గొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో సొసైటీ చైర్మన్లు నల్లవెల్లి అశోక్, కంది శివరాములు జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు బాలయ్య, సుధాకర్‌రెడ్డి, పటేల్ సాయిబాబా, శ్రీరాం సురేశ్, శ్రీనివాస్, ప్రభు, రాజిరెడ్డి, చిన్న సాయిలు, మధుకర్, మాలి, రాజు తదితరులు పాల్గొన్నారు.

జుక్కల్ మండల కేంద్రంలో సహకార సంఘం జెండాను ఆవిష్కరిస్తున్న చైర్మన్ శివానంద్

పిట్లం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో జెండాను ఆవిష్కరిస్తున్న చైర్మన్ శపథంరెడ్డి

లింగంపేట, నవంబర్14: సహకార సంఘాల వారోత్సవాల సందర్భంగా లింగంపేటలోని సహకార సంఘం ఎదుట చైర్మన్ దేవేందర్‌రెడ్డి జెండా ఆవిష్కరించారు. మండలంలోని నల్లమడుగు సహకార సంఘంలో చైర్మన్ సుప్పాల రమేశ్, శెట్పల్లిసంగారెడ్డి గ్రామంలో చైర్‌పర్సన్ సుకన్యాఅశోక్‌రెడ్డి జెండాలను అవిష్కరించారు. లింగంపేటలోని సహకార బ్యాంకు వద్ద మేనేజర్ కుమారస్వామి జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో సహకార సంఘాల సీఈవోలు పెంటయ్య, శ్రీనివాస్, మహిపాల్‌రెడ్డి, డైరెక్టర్లు, రైతులు పాల్గ